# గడ్డిమందుపై నిషేధం విధించాలి

- అది పర్యావరణం, ఆరోగ్యానికి ప్రమాదకరం
- ఆత్మహత్యలకు ఆయుధంగా మారిన పారాక్వాట్
- ప్రాణాంతక గడ్డి మందుపై చర్యలు తీసుకోవాలి
- లోక్ సభలో ఎంపీ డాక్టర్ కడియం కావ్య

— వివరాలు2వ పేజీలో..



TELTEL/2022/83842

PRABHATA GAMANAM

ప్రభాత గమనం

తెలుగు దినపత్రిక

శనివారం 28, మార్చి 2026 | వరంగల్ | సంపుటి :04 | సంచిక :190 | పేజీలు :4 | వెల. 3/-




2

## నియోజకవర్గంగా
# కేసముద్రం?

- కేసముద్రంకు 'అసెంబ్లీ' అర్హత
- మున్సిపాలిటీ హోదాతో మారుతున్న సమీకరణాలు..
- నియోజకవర్గ కేంద్రంగా మారేందుకు అన్ని హంగులు సిద్ధం.
- అభివృద్ధి పథంలో పట్టణం దూకుడు
- రూ. 500 కోట్లతో స్థానికంగా కొనసాగుతున్న భారీ అభివృద్ధి పనులు
- దేశవ్యాప్తంగా పేరుగాంచిన కేసముద్రం అగ్రికల్చర్ మార్కెట్..
- జాతీయ స్థాయిలో చక్రం తిప్పుతున్న స్థానిక రాజకీయ దిగ్గజాలు
- మానుకోటలో కొత్త నియోజకవర్గంపై జోరందుకున్న చర్చ..

తెలంగాణ రాజకీయ యవనికపై నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ ప్రక్రియ సరికొత్త చర్చకు తెరలేపింది. దశాబ్దాల నిరీక్షణకు తెరదించుతూ, భౌగోళికంగా మరియు ఆర్థికంగా బలోపేతమైన ప్రాంతాలకు 'అసెంబ్లీ' హోదా కల్పించే దిశగా అడుగులు పడుతున్నాయి. ముఖ్యంగా మహబూబాబాద్ జిల్లాలో అత్యంత కీలకమైన కేసముద్రం ప్రాంతం, ఇప్పుడు ఒక పూర్తిస్థాయి నియోజకవర్గంగా రూపాంతరం చెందేందుకు అన్ని అర్హతలను చాటుకుంటోంది. నిన్నటి వరకు గ్రామ పంచాయతీగా, నేడు మున్సిపాలిటీగా ఎదిగిన ఈ పట్టణం, రేపు శాసనసభలో తనకంటూ ఒక ప్రత్యేక గళాన్ని వినిపించేందుకు సిద్ధమవుతోంది. రాష్ట్రంలో అసెంబ్లీ స్థానాల సంఖ్య 119 నుండి 179కి పెరుగుతుందన్న సంకేతాలతో పాటు, ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 26 అమలుపై కేంద్రం చూపుతున్న సుముఖత కేసముద్రం వాసుల్లో కొత్త ఆశలు చిగురింపజేస్తోంది. జాతీయ స్థాయి గుర్తింపు పొందిన వ్యవసాయ మార్కెట్, సుమారు 500 కోట్ల రూపాయలతో జరుగుతున్న అభివృద్ధి పనులు, నానాటికీ పెరుగుతున్న జనాభా.. వెరసి కేసముద్రాన్ని ఒక 'పొలిటికల్ హబ్'గా మారుస్తున్నాయి. ఢిల్లీ స్థాయిలో చక్రం తిప్పుతున్న స్థానిక నేతల వ్యూహాలు, ప్రభుత్వ పెద్దల ఆలోచనలు తోడవ్వడంతో, మానుకోట జిల్లా రాజకీయ ముఖచిత్రంలో కేసముద్రం నియోజకవర్గం ఏర్పాటు ఖాయమనే ప్రచారం జోరందుకుంది. 33 శాతం మహిళా రిజర్వేషన్ల అమలుతో కలిపి జరిగే ఈ పునర్విభజనలో, కేసముద్రం ఒక ప్రత్యేక 'బ్రాండ్'గా అవతరించబోతోందా అనేది ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా ఆసక్తికరంగా మారింది.

— హైదరాబాద్, ప్రభాత గమనం

## తెలంగాణ రాజకీయాల్లో
# బిగ్ ట్విస్ట్



03

- కొత్త పార్టీపై సంచలన ప్రకటన చేసిన కల్వకుంట్ల కవిత..
- వచ్చే నెల 25న పార్టీ పేరు ప్రకటించనున్నట్లు వెల్లడి

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తన సొంత రాజకీయ పార్టీపై బిగ్ అప్డేట్ ఇచ్చారు. శ్రీరామనవమి వేళ ఈ కీలక ప్రకటన చేస్తూ.. వచ్చే ఏప్రిల్ 25న కొత్త పార్టీని ప్రారంభించనున్నట్లు వెల్లడించారు.

## కమనీయం..
# కళ్యాణం

- వైభవంగా సీతారాముల కల్యాణ మహోత్సవం
- రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

04



శనివారం
28.03.2026
www.prabhatagamanam.com

PRABHATA GAMANAM
ప్రభాత గమనం
తెలుగు దినపత్రిక




# నియోజకవర్గంగా కేసముద్రం?

- తెరపైకి నియోజకవర్గాల పునఃవ్యవస్థీకరణ
- ఇటీవలే మున్సిపాలిటీగా ఆవిర్భావం
- నియోజకవర్గం ఏర్పాటుకు అన్ని అర్హతలు
- ఇప్పటికే రూ.500 కోట్లతో స్థానికంగా అభివృద్ధి పనులు
- ఇక్కడి వ్యవసాయ మార్కెట్ కి జాతీయ స్థాయిలో గుర్తింపు
- ఢిల్లీ స్థాయిలో చక్రం తిప్పుతున్న స్థానిక నేతల
- వేం మనసులో కేసముద్రం నియోజకవర్గం మాట

**హైదరాబాద్, ప్రభాత గమనం:**

రాష్ట్రంలో నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ అంశం జోరందుకుంది. తమ ప్రాంతం కొత్త నియోజకవర్గంగా అవతరించబోతుందనే చర్చ ఆయా పట్టణ కేంద్రాల్లో, నగరాలలో ప్రధానంగా వినిపిస్తోంది. ఇటీవలే.. కేంద్రం నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణకు చర్యలు తీసుకోనున్నట్టు ప్రకటించడం ఈ చర్చలకు బలం చేకూర్చుతోంది. దీంతో జనాభా పెరుగుదల, ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014లోని సెక్షన్ 26 ప్రకారం, తెలంగాణలో ఇప్పుడున్న అసెంబ్లీ స్థానాలు 119 నుంచి 179 స్థానాలకు పెరగనున్నట్టుగా తెలుస్తోంది. ఈ కొత్తగా ఏర్పడే స్థానాల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు వర్తించే అవకాశం కూడా ఉంది. కేంద్రం చేసిన ఈ నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ అంశంతో రాష్ట్రంలోని ముఖ్యపట్టణ, నగర ప్రజలు తమ ప్రాంతం నియోజకవర్గంగా మారుతుందని, తమకు ఓ ఎమ్మెల్యే వస్తాడని జోరుగా చర్చించుకుంటున్నారు. ఈ నేపథ్యంలో మానుకోట జిల్లాలో ఉన్నటువంటి 16 మండలాల్లో ఏ ప్రాంతం నూతన నియోజకవర్గంగా మారుతుందన్నది ఆసక్తి రేపుతోంది. ముఖ్యంగా కేసముద్రం ప్రాంతం నియోజకవర్గంగా రూపాంతరం చెందే అవకాశం మెండుగా కనిపిస్తోంది. నియోజకవర్గం అయ్యేందుకు కేసముద్రం ప్రాంతంకు అన్ని అర్హతలు ఉన్నాయి. ప్రధాన బ్యాంకులు, జనాభా, స్థానికంగా ఉన్న వసతుల రూపేనా చూసుకుంటే కేసముద్రం అనతి కాలంలోనే నియోజకవర్గంగా మారుతుందని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇటీవలే కేసముద్రం ప్రాంతం నూతన మున్సిపాలిటీగా అవతరించింది. గ్రామ పంచాయతీ నుంచి మేజర్ గ్రామపంచాయతీగా అనంతరం మున్సిపాలిటీగా తదనంతరం నియోజకవర్గంగా కూడా కేసముద్రం మారే అవకాశం ఉంది.

### - వేం పైనే ఆశలు



కనీవినీ ఎరుగని రీతిలో కేసముద్రం మండలాన్ని అద్భుతంగా వేం నరేందర్ రెడ్డి కొన్ని వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టారు. ఇంత గొప్ప సంకల్పంతో మండలాన్ని అభివృద్ధి పనుల వైపు పరుగులు పెట్టిస్తున్నారు. ఇంత అభివృద్ధి చెందుతున్న కేసముద్రం మండలాన్ని నియోజకవర్గంగా ఏర్పాటు చేస్తే మరెంతగానో అభివృద్ధి చెందుతుందని మండల ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. నియోజకవర్గంగా ఏర్పాటు అయితే అన్ని సామాజిక వర్గాలు రాష్ట్ర అసెంబ్లీకి వెళ్లే అవకాశం లభిస్తుంది. కేసముద్రం మండలాన్ని నియోజకవర్గంగా మలచడానికి వేం నరేందర్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెడతారని మండల ప్రజలు కోరుతున్నారు.

### కేసముద్రమే ఎందుకు..?

మానుకోట జిల్లాలో కేసముద్రమే ఎందుకు నియోజకర్గంగా మారే అవకాశం ఉందీ అంటే.. కేసముద్రం మానుకోట జిల్లా కేంద్రంలో ప్రధాన మండల కేంద్రం. జిల్లాలో ఏ మండల కేంద్రంలో జరగనట్టుగా వేం నరేందర్ రెడ్డి ప్రత్యేక చొరవతో కేసముద్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్తుంది. రూ.500 కోట్లతో మండల కేంద్రంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. సెంట్రల్ లైంటింగ్, ఇంజనీరింగ్ కాలేజీ, డిగ్రీ కాలేజీ, జూనియర్ కాలేజీ, గురుకులాలు, 50 పడకల ప్రభుత్వ ఆస్పత్రి, ప్రధానంగా కేసముద్రం దేశంలో పేరుగాంచిన వ్యవసాయ మార్కెట్ కలిగి ఉన్నది. అన్ని రకాల బ్యాంకులు మండల కేంద్రంలో ప్రజలకు అందుబాటులో ఉన్నాయి. చుట్టుప్రక్కల పది కిలోమీటర్ల దూరంలో ఉన్న అన్నిగ్రామాలకు కేసముద్రం అన్నింటికి అనువైన ప్రాంతంగా ఉంది. కేసముద్రంలో ఒకప్పుడు గ్రామ పంచాయతీగా ఉన్నటువంటి ఇనుగుర్తి ఇవాళ మండల కేంద్రం అయింది. అలా మేజర్ గ్రామపంచాయతీలు ఉన్నటువంటి ఉప్పరపల్లి, పెనుగొండ గ్రామాలు పెద్దవిగా ఉండి కేసముద్రం పరిధిలోనే ఉన్నాయి. అన్ని సామాజిక వర్గాల ప్రజలు కేసముద్రంలో ఉండటం విశేషం. ప్రధాన రోడ్ల విస్తరణ జరుగుతూ కేసముద్రం సరికొత్త రూపును దిద్దుకుంటోంది. అంతే కాదు.. కేసముద్రంకు చెందిన ప్రధాన రాజకీయ నేతలు గల్లీ నుంచి ఢిల్లీదాకా చేరారు. అందులో ప్రధానంగా వేం నరేందర్ రెడ్డి, రవిచంద్రలు ఉన్నారని చెప్పకోవచ్చు. రాజకీయ క్షేత్రంగా కూడా కేసముద్రం అన్నిరకాలుగా చైతన్యవంతమైన ప్రాంతంగా మారింది. ఈ నేపథ్యంలో కేంద్రం చేపట్టబోయే నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణలో కేసముద్రం కొత్తగా నియోజకవర్గంగా మారుందని స్థానికులు చర్చించుకుంటున్నారు. అందుకు అన్ని రాజకీయ పక్షాలు ఏకమై నియోజకవర్గ ఏర్పాటుకు కార్యచరణతో ముందుకెళ్లాల్సిన అవసరం ఉంది. రాష్ట్ర ప్రభుత్వం దృష్టిలో తమ ప్రాంత డిమాండ్ ను తీసుకెళ్లాల్సిన ఆవశ్యకత ఉంది. మరి ప్రజల ఆకాంక్షలకు అనుగుణగా కేసముద్రం నియోజకవర్గంగా మారుతుందా లేదా అనేది మరికొన్ని రోజులు వేచి చూడాల్సిందే.

---

# గడ్డిమందుపై నిషేధం విధించాలి

- అది పర్యావరణం, ఆరోగ్యానికి ప్రమాదకరం
- ఆత్మహత్యలకు ఆయుధంగా పారాక్వాట్
- ప్రాణాంతక గడ్డి మందుపై చర్యలకు డిమాండ్
- లోక్ సభలో ఎంపీ డాక్టర్ కడియం కావ్య

వరంగల్ బ్యూరో ప్రభాత గమనం, మార్చి 27
దేశవ్యాప్తంగా తీవ్ర ఆరోగ్య, పర్యావరణ ప్రమాదాలకు కారణమవుతున్న పారాక్వాట్ డైక్లోరైడ్ (గడ్డి మందు) అనే అత్యంత ప్రమాదకర హర్బిసైడ్‌పై తక్షణమే పూర్తి నిషేధం విధించాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య కేంద్ర ప్రభుత్వాన్ని లోక్‌సభలో డిమాండ్ చేశారు. శుక్రవారం పార్లమెంట్ జీరో అవర్‌లో ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ ఎంపీ కావ్య ఆందోళన వ్యక్తం చేశారు. పారాక్వాట్ డైక్లోరైడ్ (గడ్డి మందు) వినియోగం వల్ల నేల, నీరు, ఇసుక తీవ్రంగా కాలుష్యం అవుతున్నాయని ఎత్తి చూపారు.దీని ప్రభావం వ్యవసాయ వ్యవస్థలపై తీవ్రమవుతోందని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య స్పష్టం చేశారు. ఇది కేవలం పర్యావరణానికే కాకుండా ప్రజల ఆరోగ్యానికి కూడా ప్రాణాంతక ముప్పుగా మారిందని హెచ్చరించారు. అత్యంత ఆందోళనకర విషయం ఏమిటంటే, ఈ రసాయనం గ్రామీణ ప్రాంతాల్లో ఆత్మహత్యలకు మరణాయుధంగా మారిందని ఎంపీ కావ్య పేర్కొన్నారు. పారాక్వాట్ సేవించిన సందర్భాల్లో దాదాపు 100 శాతం మరణాలు సంభవిస్తున్నాయని, దీనికి ఇప్పటి వరకు సమర్థవంతమైన యాంటిడోట్ లేకపోవడం పరిస్థితిని మరింత విషమం చేస్తోందని అన్నారు. తెలంగాణలోని వరంగల్ తో సహా పలు జిల్లాల్లో ఇది ఆత్మహత్యలకు సులభంగా అందుబాటులో ఉండే ప్రమాదకర సాధనంగా మారిందని వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య ఆందోళన వ్యక్తం చేశారు. రైతులు, పర్యావరణం, సామాన్య ప్రజల ప్రాణాలను కాపాడేందుకు పారాక్వాట్ డైక్లోరైడ్ (గడ్డి మందు) తయారీ, విక్రయం, వినియోగంపై సంపూర్ణ నిషేధం విధించాలని ఎంపీ కేంద్రాన్ని కోరారు.ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తెలంగాణ సహా పలువురు వైద్య నిపుణులు, ప్రజాప్రతినిధులు కూడా ఇదే అంశంపై ఇప్పటికే హెచ్చరికలు జారీ చేస్తూ నిషేధం కోసం ఒత్తిడి తెస్తున్నారని ఎంపీ గుర్తుచేశారు. ప్రమాదకర రసాయనాలకు బదులుగా సురక్షిత ప్రత్యామ్నాయాలను ప్రోత్సహించడంతో పాటు అవగాహన కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం ఉందని కేంద్ర ప్రభుత్వాన్ని ఎంపీ డా.కడియం కావ్య కోరారు.



# తెలంగాణ రాజకీయాల్లో బిగ్ ట్విస్ట్

- కొత్త పార్టీపై సంచలన ప్రకటన చేసిన కల్వకుంట్ల కవిత..
- వచ్చే నెల 25న పార్టీ పేరు ప్రకటించనున్నట్లు వెల్లడి

హైదరాబాద్, మార్చి 27 (ప్రభాత గమనం): తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తన సొంత రాజకీయ పార్టీపై బిగ్ అప్డేట్ ఇచ్చారు. శ్రీరామనవమి వేళ ఈ కీలక ప్రకటన చేస్తూ.. వచ్చే ఏప్రిల్ 25న కొత్త పార్టీని ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. అదే రోజున పార్టీ పేరు, జెండా ఆవిష్కరణ ఉంటుందని తెలిపారు. మేడ్చల్ మునీరాబాద్‌లోని అద్వయ కన్వెన్షన్‌లో నిర్వహించే ఆవిర్భావ సభకు నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు. నిజామాబాద్‌లోని జాగృతి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కవిత మాట్లాడుతూ... "నేను నిజామాబాద్ కోడలిని, తెలంగాణ బిడ్డను. ఇక్కడి నుంచి తీసుకునే నిర్ణయాలు దేశాన్ని ప్రభావితం చేస్తాయి. అందుకే తొలి ప్రకటన ఇక్కడి నుంచే చేస్తున్నాను" అని తెలిపారు. రాష్ట్రంలో బలమైన ప్రత్యామ్నాయ రాజకీయ శక్తి అవసరమని పేర్కొంటూ... "సర్వోదయ తెలంగాణ సాధన కోసం కొత్త పార్టీ రావాలి. తెలంగాణ ఏర్పడి పన్నెండేళ్లు అయినా నీళ్లు, నిధులు, నియామకాలు పూర్తిగా సాధించుకోలేకపోయాం" అని విమర్శించారు.

## మహిళలు, యువతకు పెద్దపీట

కొత్త తరం నాయకత్వానికి, మహిళా సాధికారతకు పార్టీలో ప్రాధాన్యం ఉంటుందని కవిత స్పష్టం చేశారు. పార్టీ అజెండాను ఏప్రిల్ 25న ప్రకటిస్తామని తెలిపారు. ఇటీవల భారత రాష్ట్ర సమితి నుంచి దూరమైన తర్వాత తీసుకున్న ఈ నిర్ణయం రాష్ట్ర రాజకీయాల్లో సంచలనంగా మారింది. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్, భారతీయ జనతా పార్టీ, బీఆర్ఎస్ వర్గాల్లో ఈ కొత్త పార్టీ ప్రభావంపై చర్చలు జోరందుకున్నాయి. తెలంగాణ సెంటిమెంట్‌తో పాటు



సాంస్కృతిక మూలాలను ప్రాధాన్యం ఇచ్చే కవిత... కొత్త పార్టీ ద్వారా ప్రజల్లోకి ఎలా వెళ్లబోతున్నారు అనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.




# మక్కల కొనుగోలు కేంద్రం ప్రారంభం

## ప్రారంభించిన ఎమ్మెల్యే మురళి నాయక్

కేసముద్రం మార్చి 27(ప్రభాత గమనం): కేసముద్రం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్లో మార్క్ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మొక్కల కొనుగోలు కేంద్రాన్ని స్థానిక ఎమ్మెల్యే మురళి నాయక్ శుక్రవారం నాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు మొక్కజొన్నలను ఆరబెట్టిన తర్వాత మార్కెట్కు తీసికొని వచ్చి మద్దతు ధర పొందాలన్నారు. దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని సూచించారు. తరుగు పేరుతో రైతుల ధాన్యానికి కోత విధిస్తే వ్యాపారస్తులపై చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, మున్సిపల్ చైర్మన్ సునీత, అల్లం నాగేశ్వరరావు, అంబటి మహేందర్ రెడ్డి, బండారు వెంకన్న, దస్రు నాయక్, నీలం దుర్గేష్,సమ్మి గౌడ్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.







# వైభవంగా రాములోరి కళ్యాణం

- గ్రామాల్లో అంబరాన్నంటిన సంబురాలు
- వీధివీధిన మండపాలు
- జోరుగా అన్నదానాలు

నెక్కొండ మార్చి 27(ప్రభాత గమనం): శ్రీరామనవమి సందర్భంగా బొల్లికొండ శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవస్థానాన్ని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి శుక్రవారం నాడు దర్శించుకున్నారు. జాతరలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేసిన ఆయన, శ్రీరాముడి ఆశయాలు భవిష్యత్ తరాలకు ఆదర్శనీయమని పేర్కొంటూ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గటిక అజయ్ కుమార్, సంగని సూరయ్య, కొమ్ము రమేష్ యాదవ్, జాటోత్ రమేష్ నాయక్, సూరం రాజి రెడ్డి, సారంగపాణి, సోమన్న, సంపత్ రావు, విరస్వామి, నరేందర్ రెడ్డి, సురేష్ గౌడ్, మాతంగి రాజు, సర్పంచ్ అరుణ యాకు, బానోత్ రామచంద్రు, మంజులవిగన్, గుగులోతు రమేష్, నవీన్, శ్రవణ్ పాల్గొన్నారు.

## ఉప్పరపల్లిలో..

కేసముద్రం మార్చి 27(ప్రభాత గమనం): కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామంలోని శివరామగిరి క్షేత్రం నందు శ్రీరామనవమి వేడుకలు శుక్రవారం నాడు అత్యంత వైభవంగా జరిగాయి. లోక కళ్యాణం కోసం సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని గ్రామ ప్రజలందరి సమక్షంలో కన్నుల పండువగా నిర్వహించారు.ఈ వేడుకలు గ్రామ సర్పంచ్ ఏర్పుల సునీత కుమార స్వామి,ఉప సర్పంచ్ ఆవుల ఐలయ్య దంపతుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. వీరు కళ్యాణోత్సవంలో పాల్గొని స్వామివారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సమర్పించారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య సీతారాముల కళ్యాణ ఘట్టం అత్యంత భక్తిశ్రద్ధలతో సాగింది. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో వార్డు మెంబర్లు బండారు యాకమ్మ దంపతులు,మమత దంపతులు,రాజబోయిన శ్రీను దంపతులు, బాలకుమార్ దంపతులు, అనిల్ దంపతులు,వరలక్ష్మి దంపతులు భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు. కళ్యాణం అనంతరం భక్తులందరికీ తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. గ్రామంలో భక్తి భావం వెల్లివిరిసేలా,ఆలయ కమిటీ అందరి సహకారంతో ఈ కార్యక్రమం దిగ్విజయంగా పూర్తి చేశారు.

## ఆధ్యాత్మిక శోభ..

కేసముద్రం మార్చి 27(ప్రభాత గమనం): కేసముద్రం మండలం తాళ్లపూసపల్లి,కాట్రపల్లి గ్రామాల్లో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం శుక్రవారం నాడు అత్యంత వైభవంగా జరిగింది. భక్తుల జయజయధ్వానాలు, వేదమంత్రోచ్చారణల మధ్య సీతారాముల వివాహ ఘట్టాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. ఈ వేడుకల్లో సమ్మిగౌడ్ ఫౌండేషన్ చైర్మన్ చిలువేరు సమ్మిగౌడ్ పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

### - తాళ్లపూసపల్లిలో వైభవం

తాళ్లపూసపల్లిలో జరిగిన కల్యాణ వేడుకలో శ్రీరాముల వారి తరపున బండారు యాకన్న–దేవేంద్ర దంపతులు, సీతాదేవి తరపున రాచర్ల వీరన్న–మంజుల దంపతులు కన్యాదానం నిర్వహించారు. ఈ వేడుకలో సమ్మిగౌడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భక్తులకు భారీగా అన్నదాన సౌకర్యం కల్పించారు.అలాగే ఆంజనేయ స్వామి ఆలయానికి రంగుల దాతలుగా రావుల రవిచందర్ రెడ్డి, నాళ్ళ వీరన్న తమ ఉదారతను చాటుకున్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బండి మల్లేష్, కట్టయ్య, ఉప్పలయ్య, గొర్రె వెంకన్న, బోయిని ఉప్పలయ్య, నాళ్ల శ్రీను, బండి శ్రీనివాస్, యాదగిరి, కలేరు వెంకన్న, శ్రవణ్, సురేందర్, శంకరయ్య, వంశీ, అల్లి అశోక్, వేణు, వెంకన్న, మల్లయ్య, శ్రీనివాస్, గోపయ్య, మురళీ తదితరులతో పాటు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### - కాట్రపల్లిలో ఆధ్యాత్మిక శోభ:

అనంతరం కాట్రపల్లి గ్రామంలో జరిగిన సీతారాముల కల్యాణ వేడుకలో కూడా చిలువేరు సమ్మిగౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అక్కడ కూడా రావుల విజయ పాల్ రెడ్డి దంపతులతో కలిసి సమ్మిగౌడ్ ఫౌండేషన్ తరపున మహాన్నదానం చేశారు...సర్పంచ్ సూరయ్యదంపతులు , ఉపసర్పంచ్ యాకన్న దంపతులు, రాకేష్ రెడ్డి పాల్గొన్నారు.

## రేకుల తండాలో వైభవంగా కళ్యాణ మహోత్సవం



కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని రేకుల తండాలో శ్రీ హనుమాన్ ఆలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఆధ్వర్యంలో సీతారామ కళ్యాణ మహోత్సవం శుక్రవారం నాడు అంగరంగా వైభవంగా నిర్వహించారు. ఈ దివ్య కళ్యాణ మహోత్సవం సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ బానోత్ సునీత వెంకన్న దంపతులు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు.మున్సిపాలిటీ ప్రజలు సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో ఉండాలని సీతారాముల ను వేడుకున్నట్లు చైర్మన్ తెలిపారు. ఈ కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో బానోత్ శ్రీను దంపతులు,భూక్యా నరేష్ దంపతులు,బోడ బాలు దంపతులు,బానోత్ వీరు దంపతులు బానోత్ మహేష్ దంపతులు,తేజావత్ మహేష్ దంపతులు,బానోత్ భద్రు దంపతులు,గణేష్ దంపతులు,భీమన్న దంపతులు,వెంకన్న,సేవల్,తరుణ్,దుర్గ ప్రసాద్,నితిన్,తదితరులు పాల్గొన్నారు.

శనివారం
28.03.2026
www.prabhatagamanam.com
ప్రభాత గమనం
తెలుగు దినపత్రిక





# కళ్యాణం.. కమనీయం

- భద్రాద్రిలో వైభవంగా కల్యాణ మహోత్సవం

దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలంలో సీతారాముల కల్యాణ మహోత్సవం కన్నుల పండువగా జరిగింది. ప్రభుత్వ కానుక: రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దంపతులు స్వామివారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సమర్పించారు. భక్తజన సముద్రంతో భద్రాద్రి గిరులు భక్తులతో పోటెత్తాయి. భక్తులందరూ ఈ సుందర దృశ్యాన్ని తిలకించి పునీతులయ్యారు.



Printed, Published and Owned by PANDULA RAVICHANDER at .H NO 1-67/16/B/R NTR NAGAR COLONY KESAMUDRAM VILLEGE, MAHABUBABD, TELANGANA, 506101, Editor. P. Ravichander. email:www.prabhatagamanam.com * RNI NO.TELTEL/2022/83842* CELL : 7780470374